Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 31] AMARAVATI, WEDNESDAY, 21st SEPTEMBER, 2022.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 21st September, 2022.

## L. A. Bill No. 31 of 2022

**A BILL FURTHER TO AMEND THE MUNICIPAL CORPORATIONS ACT, 1955 AND THE ANDHRA PRADESH MUNICIPALITIES ACT, 1965.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy-third Year of the Republic of India as follows:

**1.** (1) This Act may be called the Andhra Pradesh Municipal Laws (Amendment) Act, 2022. *Short title and commencement.*

(2) It shall come into force on such date as the state Government may, by notification, appoint.

**2.** In the Municipal Corporations Act, 1955, in section 148, in sub-section (3), after existing proviso, the following proviso shall be added, namely,- *Amendment of section 148. Act II of 1956.*

"Provided further that it is lawful for the commissioner, to renew the lease beyond 25 years, with prior sanction of the corporation and Government, in favour of public charitable institutions and voluntary organizations who are running orphanages and asylum homes and services to mentally/physically

challenged persons and to the destitute irrespective of caste, creed and religion.".

Amendment of section 277.

Act No. 6 of 1965.

**3.** In the Andhra Pradesh Municipalities Act, 1965, in section 277, in sub-section (4), after existing proviso, the following proviso shall be added, namely,-

"Provided further that it is lawful for the Council to renew the lease beyond 25 years, with prior sanction of the government, in favour of public charitable institutions and voluntary organizations who are running orphanages and asylum homes and services to mentally/physically challenged persons and to the destitute irrespective of caste, creed and religion.".

## STATEMENT OF OBJECTS AND REASONS

As per section 148 (3) of the Municipal Corporations Act, 1955 and section 277 (4) of the Andhra Pradesh Municipalities Act, 1965 and Rules issued by the Government in G.O.Ms.No.56, M A & UD (J1) Dept., dated 05.02.2011, the lease period of any immovable property of the Municipal Council/Corporation shall be maximum twenty-five years only.

*The Hon'ble High Court in W.P.No.6354 of 2009 has held that* "Municipality may not propose or recommend nor the first respondent (Government) accord sanction for renewal of a lease of a Municipal property, beyond a period of twenty five years without conducting public auction.

In pursuant to the said orders of the Hon'ble High Court, while referring to the portion of Judgement of Hon'ble High Court as above, Government have issued orders in G.O.Ms.No. 120, MA & UD (Jl) Dept., dt.31.03.2011 as follows:-

> *"The Commissioner & Director of Municipal Administration / all the Municipal Commissioners in the State are once again instructed not to propose/furnish proposals for renewal of lease after completion of 25 years and go for public auction, as per the provisions of Act and orders of High Court."*

In view of the above provisions in law, the above High Court Judgement above, it is not possible to extend the lease period of any immovable property of the Municipal Council/Corporation beyond twenty-five years.

The reasons for the proposed amendments are that the Government has received several representations from Charitable Institutions and Organizations, for extension of lease period beyond 25 years belonging to ULBs. In order to give a supporting hand to Charitable Institutions by extending lease period beyond 25 years, the Government have taken a decision to amend the Municipal Corporation Act, 1955 and the Andhra Pradesh Municipalities Act, 1965, suitably.

This bill seeks to give effect to the above decision.

**AUDIMULAPU SURESH,**
MINISTER FOR MUNICIPAL ADMINISTRATION
& URBAN DEVELOPMENT

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clauses 1,2 and 3 of the Bill authorize the Government to issue notification in respect of the matters specified therein and generally to carry out the purposes of the Act.

As such, the notification issued, which is intended to cover matters mostly of procedural in nature is to be laid on the table of both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provision of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

**AUDIMULAPU SURESH,**
MINISTER FOR MUNICIPAL ADMINISTRATION &
URBAN DEVELOPMENT

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2022, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**AUDIMULAPU SURESH,**
MINISTER FOR MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT

**P. BALAKRISHNAMACHARYULU,**
*Secretary to State Legislature.*

## ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో

2022, సెప్టెంబరు నెల, 21వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2022 లోని 31వ శాసనసభ బిల్లు

**పురపాలక కార్పొరేషన్ల చట్టము, 1955 మరియు ఆంధ్రప్రదేశ్ పురపాలికల చట్టము, 1965లను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై మూడవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనముల (సవరణ) చట్టము, 2022 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, రాష్ట్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి రావలెను.

148వ పరిచ్ఛేదమునకు సవరణ.

1956లోని IIవ చట్టము.

2. పురపాలక కార్పొరేషన్ల చట్టము, 1955 యొక్క 148వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3)లోని ప్రస్తుతమున్న వినాయింపు తరువాత, ఈ క్రింది వినాయింపును చేర్చవలెను, అదేదనగా,-

"అంతేకాక, పబ్లిక్ ధార్మిక సంస్థలు మరియు స్వచ్ఛంద వ్యవస్థల ప్రయోజనము కొరకు అనాథ శరణాలయములు మరియు ఆశ్రమ గృహములు మరియు కుల, మత విశ్వాసము, మరియు మతముతో నిమిత్తము లేకుండా మానసిక/శారీరక అంగవైకల్యము కలిగిన వ్యక్తుల మరియు అభాగ్యుల సేవల కొరకు, కార్పొరేషన్ మరియు ప్రభుత్వ పూర్వ మంజూరుతో 25 సంవత్సరములకు మించి, లీజును నవీకరించుటకు కమీషనరుకు న్యాయబద్ధమై ఉండును.".

277వ పరిచ్ఛేదమునకు సవరణ.

1965లోని 6వ చట్టము.

3. (1) ఆంధ్రప్రదేశ్ పురపాలికల చట్టము, 1965 యొక్క 277వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (4)లోని ప్రస్తుతమున్న వినాయింపు తరువాత, ఈ క్రింది వినాయింపును చేర్చవలెను, అదేదనగా,-

"అంతేకాక, పబ్లిక్ ధార్మిక సంస్థలు మరియు స్వచ్ఛంద వ్యవస్థలు నిర్వహించే అనాథ శరణాలయములు మరియు ఆశ్రమ గృహములు మరియు కుల, మత విశ్వాసము మరియు మతముతో నిమిత్తము లేకుండా, మానసిక/శారీరక అంగవైకల్యం కలిగిన వ్యక్తుల మరియు అభాగ్యుల సేవల కొరకు, ప్రభుత్వ పూర్వ మంజూరుతో, 25 సంవత్సరములకు మించి లీజును నవీకరించుటకు కౌన్సిలుకు న్యాయబద్ధమై ఉండును.".

## ఉద్దేశాలు - కారణాలు

పురపాలక కార్పొరేషన్ల చట్టము, 1955 యొక్క 148(3) పరిచ్ఛేదము మరియు ఆంధ్రప్రదేశ్ పురపాలికల చట్టము, 1965 యొక్క 277(4) పరిచ్ఛేదము మరియు 05-02-2011వ తేదీగల ఎమ్ఏ & యుడి (జె1) శాఖ, జి.ఓ.ఎమ్ఎస్.నెం.56లో ప్రభుత్వము ద్వారా జారీచేయబడిన నియమముల ప్రకారము, పురపాలక కౌన్సిలు/కార్పొరేషన్ యొక్క ఏదేని స్థిరాస్తి యొక్క లీజు కాలావధి గరిష్ఠంగా ఇరవైఐదు సంవత్సరములు మాత్రమే ఉంటుంది.

గౌరవనీయ ఉన్నత న్యాయస్థానము 2009లోని రిట్‌పిటీషన్ నెం.6354లో "పబ్లిక్ వేలము జరుపకుండా పురపాలక ఆస్తి యొక్క లీజును, ఇరవైఐదు సంవత్సరములకు మించిన కాలావధికి పురపాలిక ప్రతిపాదించడం లేదా సిఫారసు చేయడంగాని, మొదటి ప్రతివాది (ప్రభుత్వము) నవీకరణకు మంజూరు ఇవ్వడంగాని వీలుపడదు" అని అభిప్రాయపడింది.

గౌరవనీయ ఉన్నత న్యాయస్థానపు, సదరు ఉత్తరువులను పురస్కరించుకొని, పైన పేర్కొనబడిన గౌరవనీయ ఉన్నత న్యాయస్థానపు తీర్పు యొక్క భాగమును పేర్కొనునపుడు, ప్రభుత్వము 31-03-2011వ తేదీగల ఎమ్ఏ & యుడి (జె1) శాఖ, జి.ఓ.ఎమ్ఎస్.నెం.120లో ఈ క్రింది విధముగా ఉత్తరువులు జారీచేసింది:-

"చట్టపు నిబంధనలు మరియు ఉన్నత న్యాయస్థానపు ఉత్తరువులను అనుసరించి, 25 సంవత్సరములు పూర్తి అయిన తరువాత లీజు నవీకరణ కొరకు మరియు పబ్లిక్ వేలము కొరకు వెళ్లుటను ప్రతిపాదించరాదని/ప్రతిపాదన సమర్పించరాదని, పురపాలక పరిపాలన కమీషనరు మరియు డైరెక్టరు/రాష్ట్రంలోని పురపాలక కమీషనర్లు అందరిని మరొకసారి ఆదేశించడం జరిగింది."

శాసనములోని పై నిబంధనల దృష్ట్యా, ఉన్నత న్యాయస్థానపు పై తీర్పుననుసరించి పురపాలక కౌన్సిలు/కార్పొరేషన్ యొక్క ఏదేని స్థిరాస్తి యొక్క లీజు కాలావధిని పొడిగించుట సాధ్యముకాదు కనుక ఇరవైఐదు సంవత్సరములకు మైబడి మాత్రమే ఉండవలసి ఉంటుంది.

ధార్మిక సంస్థలు మరియు వ్యవస్థల నుండి యుఎల్‌బిలకు చెందిన లీజు కాలావధి 25 సంవత్సరములకు పైబడి పొడిగించవలసిందిగా అనేక విజ్ఞప్తులు ప్రభుత్వమునకు అందినందున, సవరణ చేయవలసిన అవసరము ప్రభుత్వమునకు ఏర్పడింది. లీజు కాలావధి 25 సంవత్సరములకు మించి పొడిగించడం ద్వారా ధార్మిక సంస్థలకు సహాయకహస్తాన్ని అందించేందుకు వీలుగా, పురపాలక కార్పొరేషన్ల చట్టము, 1955 మరియు ఆంధ్రప్రదేశ్ పురపాలికల చట్టము, 1965లను తగురీతిగా సవరించుటకు ప్రభుత్వము నిర్ణయించింది.

ఈ బిల్లు, పై నిర్ణయమును అమలుపరచుటకు ఉద్దేశిస్తున్నది.

**ఆదిమూలపు సురేష్**
పురపాలక మరియు
పట్టణాభివృద్ధి శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండములు 1, 2 మరియు 3లో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచన జారీచేయుటకు మరియు సాధారణముగా చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమునిస్తున్నది.

ఆ విధంగా జారీచేయబడినట్టి అధిసూచన చాలావరకు ప్రక్రియాపరమైన విషయాలకు ఉద్దేశించినవే. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకులోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధన సాధారణమైనది మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినది.

**ఆదిమూలపు సురేష్**
పురపాలక మరియు
పట్టణాభివృద్ధి శాఖ మంత్రి.

**<u>ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.</u>**

ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనముల (సవరణ) బిల్లు, 2022ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

**ఆదిమూలపు సురేష్**
పురపాలక మరియు
పట్టణాభివృద్ధి శాఖ మంత్రి.

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.